ప్రజా సమస్యల పరిష్కారానికే 'గడపగడపకు'

- సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌కు అండగా నిలవాలి
- పిప్పరలో ఎమ్మెల్యేలు వాసుబాబు, రంగనాథరాజు


పిప్పరలో మహిళలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు, మాజీమంత్రి రంగనాథరాజు

గణపవరం: ప్రజాసమస్యల పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని మాజీ మంత్రి, పశ్చిమగోదావరి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం గణపవరం మండలం పిప్పరలో 174వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. నవరత్నాల పథకాల ద్వారా ముఖ్యమంత్రి జగన్ ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకుని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇన్ని సంక్షేమ పథకాలను ఏకకాలంలో అమలుచేసిన నాయకుడు జగన్ ఒక్కరేనన్నారు. సీఎం జగన్‌కు ప్రజలంతా అండగా ఉండాలన్నారు. పథకాల అమలులో అర్హతే ప్రామాణికమని, ఎవరికైనా అర్హతఉండి పథకాలుఅందకపోతే వారికి న్యాయం చేస్తామన్నారు. ఈసందర్భంగా ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కొందరు రోడ్లు, మంచినీరు, డ్రైనేజి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.

దేశానికే ఆదర్శం గడపగడపకు మన ప్రభుత్వం

పిప్పరలో వారం రోజులపాటు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి ఎమ్మెల్యే వాసుబాబు పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి శుక్రవారంతో గ్రామంలో కార్యక్రమం పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలలో ఏర్పాటు చేసిన ముగింపు సభలో శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం ఏ ప్రభుత్వమూ చేయని వినూత్న, విప్లవాత్మక పథకాలను జగన్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో రాష్ట్రస్థాయి పరిపాలనను ప్రజల గుమ్మం ముంగిటకే తీసుకువచ్చారని అన్నారు. ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ 174 రోజులగా నియోజవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతం కావడానికి పార్టీ నాయకులు, చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువ నాయకుడు చెరుకువాడ నరేష్, ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, సర్పంచ్ కాకర బేబీ, మండల ఉపాధ్యక్షురాలు నీతిపూడి వీరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వీరవల్లి దానమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దండు రాము, పార్టీ నాయకులు కాకర శ్యాంసన్, ముత్యాల రాంబాబు, తెనాలి సునీల్, జంపన రమేష్, మద్దాల రామకృష్ణ, వడ్డి ఉమ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టోల్‌ప్లాజా వద్ద కంటి వైద్య శిబిరం


ఉంగుటూరు టోల్‌ప్లాజా వద్ద కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

ఉంగుటూరు: జాతీయ రహదార్ల అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉంగుటూరు టోల్ ప్లాజా వద్ద ఉచిత నేత్ర వైద్యశిబిరం శుక్రవారంనిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రాజెక్టు మేనేజరు బాలసుబ్రహ్మణ్యం ప్రారంభించారు. హైవే సిబ్బందికి, వాహనదార్లకు 130 మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. టీబీఆర్ ఏజీఎం రాజేష్, ఎన్‌హెచ్ అధికారి ఫణి పాల్గొన్నారు. ఏలూరు శంకర్ నేత్ర వైద్యాలయం డా. ఎండీ తస్లిమా రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. ఐఎంటీ మేనేజరు జగదీష్, ప్లాసా మేనేజరు ఎ.లక్ష్మణరావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కుష్టు నిర్మూలన మనందరి బాధ్యత


విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యసిబ్బంది

గణపవరం: కుష్టు రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని వైద్యసిబ్బంది కోరారు. శుక్రవారం గణపవరం మండలం కాశిపాడులో పిప్పర పీహెచ్‌సీ సిబ్బంది జాతీయ కుష్టు నివారణ పక్షోత్సవాల ముగింపు సందర్భంగా కాశిపాడులో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య సహాయకుడు నామాలరాజు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం ఇంటింటా సర్వే

దెందులూరు: కొవ్వలిలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో విద్యార్థుల ప్రవేశం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు హాస్టల్ వార్డెన్లు గ్రామాల బాట పట్టారు. దోసపాడులో శుక్రవారం ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను, విద్యార్థులను కలిశారు. హాస్టల్‌లో సౌకర్యాలను వివరించి పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వార్డెన్లు గోల్డెన్ రాజు, కర్ణుడు కోరారు.

ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయాలి


పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో ప్లాస్టిక్ నిరోధకంపై కళాజాత

పెదవేగి : ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు అవసరమని కళాజాత కళాకారులు ఎం శేఖర్ బాబు అన్నారు. శుక్రవారం పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో ప్లాస్టిక్ నిషేధంపై కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ వారి ఆదేశానుసారం జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నివారణ, పారిశుద్ధ్యం, జగనన్న నవరత్నాలు తదితర కార్యక్రమాలపై ప్రజలలో అవగాహన కల్పించడం కోసం కళాజాత రూపంలో ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి, గ్రామస్తులకు శనివారం అవగాహన ప్రదర్శన నిర్వహించినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాతా రమ్య కుమార్, ఎంపీడీవో జీ ఆర్ మనోజ్, కార్యదర్శి ప్రసాద్, మహిళా పోలీసు జ్యోతి గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంటీఎస్ టీచర్ సేవలు స్ఫూర్తిదాయకం

భీమడోలు: గుండుగొలను సీఎస్‌ఐ ఎయిడెడ్ పాఠశాలలో పని చేస్తున్న ఎంటీఎస్ టీచర్ రాచమళ్ల కృష్ణమోహన్ శుక్రవారం పదవీ విరమణ చేసారు. 1998 బ్యాచ్‌కి చెందిన రాచమళ్ల కృష్ణమోహన్‌కు ప్రభుత్వం మినిమమ్ టైం స్కేల్ టీచర్‌గా నియమించింది. దీనితో ఆతను ఎయిడెడ్ పాఠశాలలో టీచర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. 60 ఏళ్లు నిండడంతో పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆయనను ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో డి.సాంబశివరావు మాట్లాడుతూ కృష్ణమోహన్ చిన్నారులకు స్ఫూర్తిదాయకమైన సేవలందించారన్నారు. కృష్ణమోహన్ మాట్లాడుతూ తమకు ఉద్యోగాలు కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరచిపోలేనన్నారు. తొలుత జరిగిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో చిన్నారులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేసారు. కృష్ణమోహన్‌ను దుశ్శాలువాతో సన్మానించారు. సచివాలయాల కన్వీనర్ గొటికల మురళీ, చర్చి కౌన్సిల్ సభ్యుడు చేబత్తిన అనిల్, పాస్టర్ కె.ఇశ్రాయేల్, హెచ్‌ఎం ఎం.రమేష్, టీచర్ శాంతకుమారి, రిటైర్డ్ టీచర్ పి.వేదమణి, పేరెంట్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యర్రమిల్లిపాడు సర్వేయర్ వెంకటేష్ మృతి

ఉంగుటూరు: యర్రమిల్లిపాడు సచివాలయంలోని సర్వేయర్ ఎస్.వెంకటేష్ (25) శుక్రవారం మృతి చెందారు. ఈయన విధి నిర్వహణ పనులు పూర్తి చేసుకుని తిరిగి సచివాలయానికి వస్తుండగా ఆకస్మికంగా పడిపోవడంతో ఆయనను వెంటనే రాజమండ్రిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. రైతులు అందించిన స్పందన ఫిర్యాదు మేరకు జిల్లా సర్వేయర్ విచారణకు శుక్రవారం గోపాలపురం వచ్చారు. దాంతో మండల సర్వేయర్ శ్రీనివాస్ చుట్టుపక్కల సర్వేయర్లు, వీఆర్వో నాగరాజు అక్కడికి వెళ్లారు.మధ్యాహ్నం 2గంటల తరువాత వెంకటేష్ మోటారుసైకిల్‌పై యర్రమిల్లిపాడు వస్తుండగా గొల్లగూడెం వద్ద కళ్లు తిరిగుతున్నాయని కూలబడిపోవడంతో ఆసుపత్రికి తరలించారు. ఆయన వెంట నల్లమాడు వీఆర్వో నాగరాజు, యర్రమిల్లిపాడు సర్పంచి తమ్మిన శ్రీనివాసరావు ఉన్నారు. మృతదేహాన్ని బంధువులకు అప్పగించడంతో తాడేపల్లిగూడెం తీసుకువెళ్లారు. తహసీల్దారు వెంకటరమణ తదితరులు వెంకటేష్ మృతికి సంతాపం తెలిపారు.

సమస్యలపై వినతుల స్వీకరణ


ప్రజల సమస్యలపై అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. రోడ్లు, డ్రైయిన్లు, విద్యుత్ స్తంభాలు, ఇంటి రుణాలు, వ్యక్తిగత అవసరాలు, ఇతర సమస్యలపై పలువురు ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలు ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం అందించే విషయంలో ఆ సంఘ నాయకులతో మాట్లాడారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

నేడు సోమవరప్పాడులో జగనన్న సురక్ష సర్వే

దెందులూరు: సోమవరప్పాడులో జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, మండల వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, గ్రామ సర్పంచ్ సరిగే నాగరాజు తెలిపారు. ఉదయం 8 గంటలకు సోమవరప్పాడు సచివాలయ ఆవరణలో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర కోరారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు విజయరాయిలో మధ్యాహ్నం 12 గంటలకు జానంపేటలో, సాయంత్రం 4.30 గంటలకు ఏలూరు రూరల్ మండలం కొక్కిరాయిలంకలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని వివరించారు.

మేధినరావుపాలెం- చక్రాయిగూడెం రోడ్డు నిర్మాణం


మేధినరావుపాలెం- చక్రాయిగూడెం రోడ్డు పనులను పరిశీలిస్తున్న కామిరెడ్డి నాని

దెందులూరు: పెదవేగి, దెందులూరు మండలాల ప్రజలందరికీ పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి రూ.1.15 కోట్లతో నిర్మిస్తున్న మేధినరావుపాలెం- చక్రాయిగూడెం రోడ్డు నిర్మాణంతో ప్రయాణ కష్టాలు తీరినట్లేనని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. శుక్రవారం మేధినరావుపాలెం- చక్రాయిగూడెం వద్ద నిర్వహించనున్న రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పనులను పరిశీలించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

3 నుంచి కొవ్వలిలో గడపగడపకు మన ప్రభుత్వం

దెందులూరు: కొవ్వలిలో జూలై 3వ తేదీ నుంచి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. శుక్రవారం వైఎస్సార్‌సీపీ కొవ్వలి గ్రామ అధ్యక్షుడు కాటి సుధాకర్ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, గృహసారథులు, ప్రజాప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాని మాట్లాడుతూ 3 నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పూర్తి సమాచారంతో అధికారులు, సచివాలయ ఉద్యోగులు కార్యక్రమానికి హాజరుకావాలని సూచించారు. మండల వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, సర్పంచ్ ఇంటేటి మధులతా గంగాధర్, సొసైటీ చైర్మన్ కొమ్మిన నాగు, ఎంపీటీసీ గోరిపర్తి వరలక్ష్మి రంగారావు, జిల్లా కార్యదర్శి గొల్లా వీరాస్వామి, నాయకులు, కార్యకర్తలున్నారు.

కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వే పరిశీలన


కురెళ్లగూడెంలో సర్వే బృందాల సభ్యులకు సూచనలందిస్తున్న వైద్యాధికారి బి.లీలా ప్రసాద్

భీమడోలు: కుష్టు వ్యాధి నిర్ధారణలో భాగంగా పూళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇంటింటి సర్వే ముమ్మరంగా చేపడుతున్నారు. వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఆశవర్కర్, ఏఎన్ఎంలు బృందాలు ఇంటింటికీ వెళ్లి ఇళ్లలోని ప్రతి ఒక్కరినీ సర్వే చేస్తున్నారు. గృహాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలోని చిన్నారులను సైతం పరీక్షించారు. శరీరంపై రాగి, బూడిద మచ్చలు, స్పర్శ తెలియని మచ్చలు నిర్ణయించే కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా పూళ్ల పీహెచ్‌సీ పరిధిలోని కురెళ్లగూడెంలో నిర్వహించిన సర్వేను శుక్రవారం వైద్యాధికారి బి.లీలా ప్రసాద్ పరిశీలించారు. శరీరంపై అనుమానాస్పదంగా ఉన్న మచ్చలను ఆయన పరిశీలించి వాటిని సర్వేలో నమోదు చేయించారు. టీము సభ్యులు సర్వే సక్రమంగా చేస్తున్నదీ లేనిదీ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలందించారు. మండల పరిధిలో పూళ్ల పీహెచ్‌సీ పరిధిలోని 7,825 గృహాలను సందర్శించాల్సి ఉండగా ఇప్పటి వరకు 25శాతం సర్వే పూర్తి అయ్యిందన్నారు. ఈనెల 26 నుంచి జూలై 16వ తేదీ వరకు వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటారని, శరీరంపై ఉన్న మచ్చలు పరీక్షలు చేసి అవసరమైన మందులను పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఎంపీహెచ్‌ఈవో కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- నడిపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం


ప్రభుత్వం ద్వారా అందించిన పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

పెదవేగి : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందించిందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. పెదవేగి మండలం నడిపల్లిలో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 2వ రోజు శుక్రవారం స్థానిక సర్పంచ్ మేకా అప్పాయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానికులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలోని మరియతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి పథకాలు అందని వారి వివరాలు సేకరించి వారికి న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు, వలంటీర్లకు సచివాలయ సిబ్బందికి అబ్బయ్యచౌదరి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే విషయంలో పార్టీలు, వర్గాల పేరుతో వేరు చేయకుండా అర్హత ఒక్కటే ప్రామాణికంగా చూశామని ఎమ్మెల్యే చెప్పారు. సంక్షేమ పథకాలు అందించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికి ఆదర్శనీయమంగా నిలిచారని అబ్బయ్యచౌదరి పేర్కొన్నారు. ప్రజలంతా వైఎస్సార్ సీపీ అండగా ఉండాలని కోరారు. జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, ఎంపీపీ తాతా రమ్య, విజయరాయి సొసైటీ అధ్యక్షులు పాలడుగు పెదబాబు, సర్పంచ్ మేక అప్పాయమ్మ, గ్రామ నాయకులు ఉక్కుర్తి నాగేశ్వరరావు, మేక రమేష్, గొట్టేటి స్టాలిన్, ఇతర గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నేడు జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభం

పెదపాడు: జగనన్న సురక్ష కార్యక్రమం మండలంలో జూలై 1నుంచి నిర్వహిస్తున్నట్లు పెదపాడు ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి తెలిపారు. 1తేదీన కొక్కిరపాడు గ్రామంలోని వీఓ భవనంలో సురక్ష కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. 4న సత్యవోలులో, 5న అప్పనవీడు, 6న నాయుడుగూడెం, 7న వట్లూరు, 10న సకలకొత్తపల్లి, 11న కొక్కిరపాడు, 12న వీరమ్మకుంట, 13న వట్లూరు, 14న పెదపాడు, 15న వట్లూరు, 17న కొత్తముప్పర్రు, 18న ఏపూరు, 19 పాతముప్పర్రు, 20 ఏపూరు, 21న తోటగూడెం, 22న అప్పనవీడులోను, 24న కొత్తూరు గ్రామం, 25 వసంతవాడ, 26 గుడిపాడు, 27 కలపర్రు, 28న పెదపాడు గ్రామ పచివాలయాల పరిధిలోని కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

జగనన్న సురక్షపై అవగాహన సమావేశం

ఉంగుటూరు: గోపీనాథపట్నం కొట్టు వేంకటేశ్వరావు, సరస్వతి కళ్యాణ మండలపంలో శనివారం ఉదయం 11 గంటలకు జగనన్న సురక్షపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు హాజరవుతారని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని ఎంపీపీ గంట శ్రీలక్ష్మి కోరారు.

నేటి నుంచి జగనన్న సురక్ష

భీమడోలు: మండలంలో జూలై 1వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జగనన్న సురక్ష పథకంలో అధికారుల బృందాలు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరిస్తారని భీమడోలు ఎంపీడీవో సీహెచ్ పద్మావతి దేవి శుక్రవారం అన్నారు. మండలంలోని 17 గ్రామ సచివాలయాల పరిధిలోని సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఇప్పటికే ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారని తెలిపారు. ఎంపీడీవో, తహసీల్దార్ నేతృత్వంలోని వేర్వేరు బృందాలు సచివాలయాలకు వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటారన్నారు. ఈనెల 1వ తేదీ దుద్దేపూడి, 3వ తేదీ కోరుకల్లు, 4న ఆగడాలలంక, 5న భీమడోలు నెం.1, 6న భీమడోలు నెం.2, 7న పూళ్ల నెం.1, 10న గుండుగొలను నెం.2, 11న గుండుగొలను నెం.3, 12న పోలసానిపల్లి, 13న సూరప్పగూడెం, 15న భీమడోలు నెం.3, 17న కురెళగూడెం, 18న గుండుగొలను నెం.1, 20న పూళ్ల నెం.2, 21న పూళ్ల నెం.3, 22న అంబర్‌పేట, 24న చెట్టున్నపాడు గ్రామాల్లో అధికారులు పర్యటిస్తారని ఆమె పేర్కొన్నారు.

మోటార్ సైక్లిస్టుకు తీవ్ర గాయాలు


కైకరం వద్ద తీవ్రగాయాలతో రఘు

ఉంగుటూరు: జాతీయ రహదారిపై కైకరం వద్ద మోటారుసైక్లిస్టు అదుపుతప్పి వాహనంతో లంకలోకి దూసుకుపోయాడు. శుక్రవారం మధ్యాహ్నం ఏలూరు నుంచి తాడేపల్లిగూడెం వైపు వెళుతుండగా ఈ ప్రమాదంలో జరిగింది. తాడేపల్లిగూడెంకు చెందిన టి. రఘుకు తీవ్ర గాయాలయ్యాయి. కాలు విరిగింది. హైవే అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రుడికి ప్రాథమిక చికిత్స చేసి తాడేపల్లిగూడెంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

భీమడోలు: కిషోర బాలికలు మంచి స్పర్శ, చెడు స్పర్శలపై అవగాహన కలిగి ఉండాలని భీమడోలు ఐసీడీఎస్ పీవో కేవీ విజయలక్ష్మి అన్నా రు. గుండుగొలను-23 కేంద్రం వద్ద కార్యకర్త బి.రాజమణి ఆధ్వర్యంలో శుక్రవారం బేటీ పచావో బేటీ పడావో కార్యక్రమంపై కిషోర్ బాలికలు, మహిళలు, యువతులకు అవగాహన కల్పించారు. తొలుత గ్రామంలో వారంతా ర్యాలీ, ప్రదర్శన చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సూపర్‌వైజర్ కె.కవిత అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన పీవో కేవీ విజయలక్ష్మి మాట్లాడుతూ కిషోర్ బాలికలు అపరిచరితులు, యువకులు చెడు స్పర్శ చేసినట్లయితే వెంటనే తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకుని వెళ్లాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మల్లేశ్వరీ, మహిళా కానిస్టేబుల్ అరుణ, హెచ్‌వీ నవీన్, అంగన్‌వాడీ కార్యకర్తలు బి.రాజమణి, విజయ, పద్మ, అన్నమ్మ రమ, ఈశ్వరి, వేణు, పద్మావతి, సుందరి, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

భీమడోలు: భీమడోలు సూర్యాపేటలో పేకాట శిబిరంపై పోలీసులు శుక్రవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. బహిరంగ స్థలంలో పేకాట ఆడుతుండగా ఐదుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.5,065 స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చావా సురేష్‌కుమార్ తెలిపారు.

సచివాలయాల నిర్మాణాలు పూర్తిచేయాలి


ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెడ్పీచైర్‌పర్సన్ గంటా పద్మశ్రీను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు

గణపవరం: గ్రామాల్లో నిర్మిస్తున్న వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణాలన్నీ త్వరగా పూర్తిచేయడానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉంగుటూరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, పలు నిర్మాణాలపై ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 75 గ్రామ సచివాలయ భవనాలు, 76 రైతు భరోసా కేంద్రాలు, 58 వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లు మంజూరయ్యాయని తెలిపారు. వీటి నిర్మాణ దశలపై అధికారులతో సమీక్షించారు. 75 గ్రామ సచివాలయ భవనాల్లో దాదాపు 55 సచివాలయ భవనాల నిర్మాణం పనులు తుది దశకు చేరుకున్నాయని పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికే సుమారు 15 సచివాలయాలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. 76 ఆర్‌బీకే భవనాలకు 50 పూర్తయ్యాయని, 58 వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు 30 పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన వాటిని వచ్చేనెల చివరినాటికి పూర్తి చేసేలా కార్యచరణ రూపొందించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలో జిల్లాపరిషత్ పనులకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ తెలిపారు. ఈకార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, పంచాయతీరాజ్ ఏఈలు పాల్గొన్నారు.

జిల్లాను ఆదర్శంగా నిలపాలి

పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన గంటా పద్మశ్రీని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వాసుబాబు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ జెడ్పీ చైర్మన్‌గా వచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని జిల్లాను అభివృద్ధి పథంలో నిలపాలని కోరారు. ఈసందర్భంగా పద్మశ్రీని ఎమ్మెల్యే వాసుబాబు, నాలుగు మండలాల ఎంపీపీలు అర్ధవరం రాము, ధనుకొండ ఆదిలక్ష్మి, గంటా శ్రీలక్ష్మి, కనుమాల రామయ్య, జెడ్పీటీసీ సభ్యులు కోడే కాశీ, దేవారపు సోమలక్ష్మి, కొరిపల్లి జయలక్ష్మి, తుమ్మగుంట రంగాభవాని, పార్టీ కన్వీనర్లు దండు రాము, సంకు సత్యకుమార్, మరడ మంగారావు, రావిపాటి సత్తిబాబు వివిధ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.